అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

Rni no :- TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 04 శనివారం మే 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

## దేశాన్ని లూటీ చేసేందుకే కాంగ్రెస్ తహతహ

### అవినీతి నేతలు సిగ్గులేకుండా ప్రజల ముందుకొస్తున్నారు: ప్రధాని నరేంద్రమోదీ



దేశాన్ని యదేచ్ఛగా దోచుకునేందుకే వారు ఢిల్లీలో కొలువుతీరాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు విమర్శించారు ఆయన శుక్రవారం జార్ఖండ్‌లోని సింగ్భుమ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. మీ మేలు కోసం పనిచేసేందుకని మీరు అనుకుంటే పొరపాటని అన్నారు.

2

## రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీ నామినేషన్

రాయ్‌బరేలీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూపీలోని రాయ్‌బరేలీ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. ఆయన శుక్రవారం నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న వేళ.. తల్లి సోనియా గాంధీ, సోదరి ప్రియాంకా గాంధీ వద్రాలు, సీఎం రేవంత్‌రెడ్డి.. రాహుల్ వెంట ఉన్నారు. జిల్లా మెజిస్ట్రేట్ ఆఫీసులో నామినేషన్ పత్రాలను సమర్పించారు.



# సామాన్యులే...
# క్యాంపెయినర్లు

### దేశచరిత్రలో మొదటి సారి
### సామాన్యులతో వైసీపీ ప్రచారం
### సినీహీరోలు కాదు...ప్రముఖులు కాదు..
### 37 మందిలో ఒక్కొక్కరిది ఒక్కో బ్యాక్‌గ్రౌండ్
### ఆసక్తికరంగా వైసీపీ స్టార్ క్యాంపెయినర్లు
### 'జగన్ కోసం సిద్ధం' ఇంటింటికి మేనిఫెస్టో



**విజయవాడ, మే 3** ఎన్నికలు అధికారం దక్కించుకోవడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న ఏకైక మార్గం. ఈ ఎన్నికల్లో గెలవాలంటే సరైన, బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలి. అయితే ఈ సెలక్షన్ ఎంత ముఖ్యమో.. ఎట్ ది సేమ్ టైమ్ ప్రచారం చేసే నాయకులూ అంత ముఖ్యం. అభ్యర్థులు ప్రచారం చేసుకోవడం మామూలే కానీ జనాన్ని అట్రాక్ట్ చేసే నాయకులు కూడా చాలా అవసరం. అందుకే ప్రతిపార్టీ స్టార్ క్యాంపెయినర్‌ను ఎంపిక చేస్తుంది. అయితే వైసీపీ స్టార్ క్యాంపెయినర్ల లిస్ట్ కాస్త ఇంట్రెస్టింగ్‌గా ఉంది. అదేంటో చూద్దాం.37 మంది వైసీపీ స్టార్ క్యాంపెయినర్ లిస్ట్‌లో ఉన్న నంబర్ ఇది. ఇందులో సీఎం వైఎస్ జగన్‌తో పాటు మంత్రులు, ఇతర నేతలూ ఉన్నారు. ఇది కాదు ఇక్కడ హైలేట్ పాయింట్.. ఈ 37 మందిలో 12 మందికి అసలు రాజకీయాలతో సంబంధం లేదు. అదే ఇక్కడ అసలు పాయింట్. మరి ఎవరీ 12 మంది? వారికి స్టార్ క్యాంపెయినర్ ట్యాగ్ ఎలా వేసింది వైసీపీ? ఈ 12 మందిలో నలుగురు గృహిణిలు ఉన్నారు. ఇద్దరు రైతులు ఉన్నారు.. ఒకరు ఆటో డ్రైవర్. ఒకరు టైలర్, మరో నలుగురు రాజీనామా చేసిన గ్రామ వాలంటీర్లు. అధికారంలో ఉన్న పార్టీ స్టార్ క్యాంపెయినర్స్‌గా ఇలాంటి వారిని సెలెక్ట్ చేయడం కాస్త ఇంట్రెస్టింగ్ పాయింట్.. మామూలుగా ఫిల్మ్ స్టార్స్, ఇన్‌ఫ్లూయెన్సర్స్, లేదా సోసైటీలో పెద్దలుగా ఉండే వారిని ప్రచారం కోసం ఉపయోగించుకుంటాయి పార్టీలుకానీ దేశ చరిత్రలో ఫర్ ది ఫస్ట్ టైమ్ ఇలాంటి నిర్ణయం తీసుకొని ఉంటారు సీఎం జగన్ మోహన్ రెడ్డి.. కామన్ పీపుల్‌నే స్టార్ క్యాంపెయినర్లుగా ప్రకటించి.. ఆ లిస్ట్‌ను ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు

మిగతా 2లో

## రాష్ట్రంలో 'ఫ్రై'డే

### 47.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
### మరో మూడు రోజులు గాడ్పుల తీవ్రత
### రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బకు ఐదుగురి మృతి

2



## ఆంధ్రులంతా మేలుకోవాలి

### రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన జగన్
### ప్రభుత్వ ఆస్తులు అన్ని తాకట్టు పెట్టారు
### నంద్యాల యువగళం సభలో నారా లోకేష్

2

రాష్ట్రంతో మూడు ముక్కలాట ఆడిన జగన్‌ను ఇంటికి పంపించాలని, ఆంధ్రులంతా మేలుకోవాలన్నారు. 'యువగళం' సభలో భాగంగా యువతపై లోకేశ్ వరాలజల్లు కురిపించారు. విశాఖకు ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు.



## మెరుగైన సంక్షేమం అందిస్తాం

### 160కి పైగా అసెంబ్లీ..
### 25 ఎంపీ స్థానాలు కూటమివే..!
### బందిపోటుకు, ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం
### వైసీపీకి డిపాజిట్లు కూడా రావు
### శవరాజకీయాలు చేస్తున్న సీఎం జగన్
### మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు



**నెల్లూరు:** ఎన్డీఏ కూటమి పాలనలో మెరుగైన సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్లు తొలగించమని స్పష్టం చేశారు. జగన్ కంటే మెరుగైన పెన్షన్లు అందిస్తామని మాటిచ్చారు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నెల్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రావని చెప్పారు. వైసీపీ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. బందిపోటుకు, ఐదు కోట్ల ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం ఇదని తెలిపారు. ఉద్యోగస్తులు వందకికు వంద శాతం కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని

మిగతా 2లో

# ఫ్యామిలీ వార్...

### ప్రచార బరిలో జగన్, అవినాష్‌ల సతీమణులు
### షర్మిలకు మద్దతుగా భర్త అనిల్ కుమార్
### వివేకా సెంటిమెంట్‌తో ప్రజల్లోకి వైఎస్ సునీత
### నిట్టనిలువునా చీలిన వైఎస్ కుటుంబం
### ఫ్యామిలీ హడావుడితో వైఎస్ అభిమానుల్లో గందరగోళం



**కడప, మే 3,** పులివెందుల సభలో వేలాది మంది ముందు సొంత చెల్లిని టార్గెట్ చేసిన సీఎం జగన్ పెద్ద కలకలమే రేపారు. దానిపై ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారని షర్మిల కూడా అన్నకి కౌంటర్ ఇచ్చారు. ఇంత కాలం లేనిది జగన్ సొంతవారిపై డైరెక్ట్ ఎటాక్‌కి దిగడంతో వైఎస్ అభిమానులు ఒక్కసారిగా ఉలిక్కిపడాల్సి వచ్చింది. ఇక ఇప్పుడు తమవారికి మద్దతుగా అటు షర్మిల

మిగతా 2లో

విజేత

## దేశాన్ని లూటీ చేసేందుకు కాంగ్రెస్ తహతహ

దేశాన్ని యదేచ్ఛగా దోచుకునేందుకే వారు ఢిల్లీలో కొలువుతీరాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు విమర్శించారు ఆయన శుక్రవారం జార్ఖండ్‌లోని సింగ్భుమ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. మీ మేలు కోసం పనిచేసేందుకని మీరు అనుకుంటే పొరపాటని అన్నారు. అవినీతి, కుంభకోణాల్లో పట్టుబడినా కాంగ్రెస్, జేఎంఎం నేతలు సిగ్గులేకుండా ప్రజల ముందుకొస్తున్నారని వారు ఏం ముఖం పెట్టుకుని మీ ముందుకొస్తున్నారని ఆయన ప్రశ్నించారు. . 2014కు ముందు వారు దేశానికి చేసిందేమీ లేదని, దేశాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు కాంగ్రెస్, జేఎంఎం నేతలకు పట్టవని అన్నారు. వారు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎందుకు తహతహలాడుతున్నారని మీరు అనుకుంటున్నారని ప్రశ్నించారు..వారి ప్రభుత్వంలో పట్టపగలే ఆదివాసీలను అంతమొందించారని అన్నారు. ఆదివాసీల్లో నేరస్తుల పట్ల భయాన్ని కల్పించాలని వారు కోరుకున్నారని చెప్పారు.

## మెరుగైన సంక్షేమం అందిస్తాం

కోరారు. అధికార వైసీపీ డబ్బులతో రాజకీయం చేయాలని చూస్తోందని విరుచుకుపడ్డారు. తాము అడ్జస్ట్ అయ్యాం తప్పా.. ఒకరు తగ్గలేదు.. ఒకరు పెరగలేదని ఉద్ఘాటించారు. ఏపీ భవిష్యత్తు కోసం అడ్జస్ట్ అయ్యామని వివరించారు. సంపద సృష్టించి.. ఆదాయం పెంచి రాష్ట్ర ప్రజలను ఆదుకుంటామని చంద్రబాబు మాటిచ్చారు. ఈ ఎన్నికల్లో 160 అసెంబ్లీ.. 25 లోక్‌సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రమంతా వైసీపీ ఓటమి గాలి వీస్తోందని అన్నారు. ఈ ముఖ్యమంత్రి(జగన్) శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ, జనసేన, టీడీపీకి ఎవరూ అడ్డొంచిన తొక్కుకుంటూ పోవడమేనని చంద్రబాబు హెచ్చరించారు. 33 మంది పెన్షన్ దారులను జగన్ మోహన్ రెడ్డి చంపారని విమర్శించారు. చేతికి అందించాల్సిన పెన్షన్లను బ్యాంకుల్లో వేసి వృద్ధులు, వికలాంగులను ఇబ్బంది పెట్టిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని చంద్రబాబు పేర్కొన్నారు. విద్యా సంస్థలతో ఒక బ్రాండ్ సంపాదించుకున్న వ్యక్తి నారాయణ అని కొనియాడారు. విలువలు, గౌరవం కోసం రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు అధికార పార్టీని నిలదీసి, ఎదిరించి బయటకు వచ్చిన వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని వివరించారు. నెల్లూరు నగరానికి పూర్వ వైభవం రావాలంటే శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి, నారాయణాలను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలందరికీ టిడ్కో ఇళ్లు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో ఫ్రైడే

అమరావతి, మే 3 భానుడి ప్రతాపానికి రాష్ట్రం నిప్పుల కుంపటిని తలపించింది. ఎండ తీవ్రత, వడగాలి, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. రాత్రి పూట కూడా వేడి గాలులు తగ్గలేదు. ఈ వేసవిలోనే ఇప్పటి వరకు అత్యధికంగా శుక్రవారం నంద్యాల జిల్లా గోస్పా డు, బండిఆత్మకూరులలో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 15 జిల్లాల్లో 44 డిగ్రీల కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లా అర్థవీడులో 47.3, కడప జిల్లా చిన్నచెప్పలిలో 47.2, నెల్లూరు జిల్లా వేపినాపి అక్కమాంబపురంలో 47.1, తిరుపతి జిల్లా పెద్ద కన్నాలిలో 46.9, కర్నూలు జిల్లా పంచలింగాలలో 46.8, చిత్తూరు జిల్లా తవణంపల్లె, పల్నాడు జిల్లా రావిపాడులో 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 6 డిగ్రీ లు, రాత్రి కనీస ఉష్ణోగ్రతలు కూడా 3 నుంచి 5 డిగ్రీలు ఎక్కువగా నమోదవున్నాయి. శనివారం వివిధ ప్రాంతా ల్లో 37నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల సంస్థ హెచ్చరించింది.

మంత్రాలయం, రుద్రవరం, దాచేపల్లి, ఓబుళదేవరచెరువు, మే 3: రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ కారణంగా వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ఐదుగురు మృతి చెందారు. కర్నూ లు జిల్లాలో వడదెబ్బకు అన్నదమ్ములు మృతి చెందారు. మంత్రాలయం మండలంలోని మాధవరానికి చెందిన బోయ పెద్ద సుంకన్న(60), బోయ ఆంజనేయ(52), నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని యల్లావత్తుల గ్రామానికి చెందిన పెద్దకుళ్లాయి(25) వడదెబ్బతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. శ్రీసత్యసాయి జిల్లా కొండకమర్ల పంచాయతీ బత్తినపల్లికి చెందిన ఉబిచెర్ల క్రిష్టప్ప(53) వడదెబ్బతో గురువారం రాత్రి మృతిచెందా రు. పల్నాడు జిల్లా దాచేపల్లిలో సైకిల్ మెకానిక్ సర్వేపల్లి నాగేశ్వరరావు(72) వడదెబ్బతో మృతి చెందారు.

# సామాన్యులే క్యాంపెయినర్లు

కూడా సబ్మిట్ చేసింది. అయితే స్టార్ క్యాంపెయినర్‌కి కొత్త మీనింగ్ చెబుతుంది వైసీపీ.. తమ పథకాల లబ్ధిదారులు, సామాన్య ప్రజలే తమ పార్టీ స్టార్ క్యాంపెయినర్స్ అంటోంది. అందుకే లిస్ట్‌లో వారిని చేర్చామని చెబుతుంది. ఇప్పుడు వీరంతా జిల్లా, మండల, నియోజకవర్గ, గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించనున్నారు. వైసీపీ స్టార్ క్యాంపెయినర్స్ లిస్ట్‌లోని కొందరి బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేస్తే తేలిందేంటి అంటే.. పందలనేని శివప్రసాద్.. ఇయన అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన ఈయన.. ఓ రైతు కుటుంబానికి చెందినవారు. కటారి జగదీష్.. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన ఇయన.. రోడ్ సైడ్ ఓ షాప్ ఉంది.. బైక్స్‌కు సీట్ కవర్స్ కుడతారు. రాజమండ్రి సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన అనంత లక్ష్మి ఓ బట్టల షాప్‌లో పనిచేస్తారు. ఇక గవర్నమెంట్ టీచర్‌గా పనిచేస్తున్న సయ్యద్ అన్వర్ నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందినవారు. ఇక గ్రామ వాలంటీర్‌గా పనిచేసిన రిజైన్ చేసిన చల్లా ఈశ్వరి మైలవరం నియోజకవర్గానికి చెందిన వారు. ఇలా ఒక్కొక్కరిది ఒక్కో బ్యాక్‌గ్రౌండ్.. ఇప్పుడు వీరంతా వైసీపీ స్టార్ క్యాంపెయినర్స్..ఇవన్నీ ఎలా ఉన్నా.. నిజానికి వైసీపీలో ప్రామినెంట్ ఫేస్ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిది మాత్రమే.. ఎవరెంత ప్రచారం చేసినా.. ఎన్ని సభలు, సమావేశాలు నిర్వహించినా అది ఆ ప్రాంతం వరకే పరిమితం. కేవలం జగన్ మాట్లాడితే మాత్రమే స్టేట్ మొత్తం రీచ్ ఉంటుంది. అందుకే ఇప్పుడు ఆ పార్టీలో జగన్ వన్ మ్యాన్ షో చేస్తున్నాడనే చెప్పాలి. నిజానికి వైసీపీకి ఎంత బలగం ఉన్నా.. బలం మాత్రం జగన్ మాత్రమే.. గత ఎన్నికల్లో వైసీపీకి వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మలు స్టార్ క్యాంపెయినర్లుగా ప్రచారం చేశారు. వీరికి తోడు కొన్ని నియోజకవర్గాల్లో మోహన్‌బాబు, అలీ వంటివారు కూడా ప్రచారంలో దూకుడు చూపించారు. కానీ ఈసారి ఆ సినిమా కనిపించడం లేదు. షర్మిల కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. అన్నా చెల్లెల్ల పోరు చూడలేక వేరే దేశానికే వెళ్లిపోయారు. సో ఈసారి కుటుంబం నుంచి అంతగా సపోర్ట్ లేదు జగన్‌కి..దీంతో ప్రచార భారాన్ని మొత్తం ఆయన ఒక్కరే మోస్తున్నారు. కానీ విపక్ష పార్టీ పరిస్థితి మాత్రం మరోలా ఉంది. కూటమిలో బీజేపీ, టీడీపీ, జనసేన ఉన్నాయి. దీంతో ప్రధాని మోడీతో పాటు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో పాటు.. మూడు పార్టీల కీలక నేతలు ప్రచారం చేస్తున్నారు. టీడీపీ నుంచైతే లెక్కకు మించి నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. లోకేష్, బ్రహ్మణి, బాలకృష్ణతో పాటు పవన్‌తో పాటు మొత్తం మెగా కాంపౌండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుంది. అటు ప్రధాని మోడీ కూడా బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. దీంతో విపక్ష వర్గం మొత్తం అస్త్రశస్త్రాలను వైసీపీపై ప్రయోగిస్తుంది. కానీ అధికార పక్షం పరిస్థితే కాస్త కంగారుగా ఉందనే చెప్పాలి. ప్రస్తుతం ఏపీలో ఎన్నికలను కురుక్షేత్ర సమరంతో పోలుస్తున్నాయి అధికార, విపక్షాలు.. మరి ఈ సమరంలో ఓ వైపు జగన్ కనిపిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు, పవన్, బీజేపీ నేతలు కనిపిస్తున్నారు. స్టార్ క్యాంపెయినర్స్ అని చెబుతున్న వైసీపీ నేతల ప్రభావం ప్రజలపై పడే అవకాశం కూడా అంతంతమాత్రమే.. మరి ఈ స్టార్ క్యాంపెయినర్స్‌తో జగన్ ఎలా నెగ్గుకొస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఫ్యామిలీ వార్...

భర్త బ్రదర్ అనిల్‌తో పాటు జగన్, అవినాష్‌రెడ్డిల సతీమణిలు కూడా ప్రచారబరిలోకి దిగడంతో ఆ కుటుంబయుద్ధం ఏ టర్న్ తీసుకుంటుందనేది ఉత్కంఠ రేపుతుంది. పీసీసీ ప్రెసిడెంట్ షర్మిల రాష్ట్ర వ్యాప్త ప్రచారంలో ఉన్నారు. అన్న జగన్‌పై యుద్ధం ప్రకటించి కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షర్మిలకు మద్దతుగా ఆమె భర్త బ్రదర్ అనిల్‌కుమార్ కూడా ఇప్పుడు ప్రచార రంగంలోకి దిగారు. క్రైస్తవ మత ప్రబోధుకుడిగా పేరు తెచ్చుకున్న షర్మిల భర్త బ్రదర్ అనిల్‌కుమార్.. 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా తిరిగి వైసీపీకి మద్దతుగా క్రిస్టియన్లను ఏకం చేయడంలో సక్సెస్ అయ్యారు .. ఇప్పుడు ఆయనే వైసీపీకి వ్యతిరేకంగా క్రిస్టియన్ ఓటర్లను ప్రభావితం చేయడానికి సమావేశాలు నిర్వహిస్తున్నారు. షర్మిలకు మద్దతుగా కడప జిల్లాలో పాస్టర్లు, క్రైస్తవులతో సమావేశమవుతున్నారు. కడపలోని పలు చర్చిల్లో మత ప్రార్థనల్లో పాల్గొంటున్న ఆయన ధైర్యంగా ఉంటే ఏసుక్రీస్తు అండగా ఉంటారని పిలుపునిచ్చారు. క్రిస్టియన్ ఓటుబ్యాంకుపై బ్రదర్ అనీల్ ప్రభావం ఏ మేరకుంటుందో గత ఎన్నికల సమయంలో చూశారు వైసీపీ అధ్యక్షుడు. అనీల్ గుబులు జగన్‌లో కనిపిస్తుందని వైసీపీ శ్రేణులే అంటున్నారు. సీఎం అనుమానాలు నిజం చేసేవిధంగా బ్రదర్ అనిల్‌కుమార్ క్రిస్టియన్, మైనారిటీ ఓటర్లను తమవైపు తిప్పుకొనే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ప్రొద్దుటూరులో ఆయన పాస్టర్లతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. బహిరంగంగా ఓట్లు అడగకపోయినప్పటికీ పాస్టర్లు మాత్రం మనమంతా హస్తం గుర్తుకు ఓటేయాలని క్రైస్తవులను కోరడం వినిపించింది. మరోవైపు తమ భర్తలకు మద్దతుగా జగన్, అవినాష్‌రెడ్డిల భార్యలు ప్రచారం మొదలుపెట్టారు. సీఎం జగన్ సతీమణి భారతి పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ తరపున ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తన భర్త పోటీ చేస్తున్న ఆ సెగ్మెంట్లోని తొండూరు మండలం ఇనగనూరు నుంచి ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు. ఆమె వెంట అవినాష్‌రెడ్డి సతీమణి సమత కూడా పాల్గొంటున్నారు. సమత ఎన్నికల ప్రచారంలో కనిపించడం ఇదే మొదటి సారి. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా జగన్, ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించాలని వారిద్దరు అభ్యర్థిస్తున్నారు.. ఆ క్రమంలో సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని భారతి ధీమా వ్యక్తం చేస్తున్నారు. వీరందని ప్రచార హడావుడితో వైఎస్ అభిమానుల్లో గందరగోళం కనిపిస్తుంది. దానికి తోడు అటు జగన్‌ని ఉద్దేశించి వైఎస్ వివేకా భార్య సౌభాగ్యమ్మ షర్మిలను టార్గెట్ చేస్తూ అవినాష్ తల్లి వైఎస్ లక్ష్మిలు లేఖాస్త్రాలు సంధిస్తూ వివేకా సెంటిమెంట్‌ను మరింత రాజేస్తున్నారు. ఆ గుబులుతోనే సునీత ప్రచారంలో వైసీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు దిగుతున్నాయంటున్నారు. తాజాగా పులివెందుల మండలంలో తాజాగా సునీత కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద రంగాపురంలో ఆమె ప్రచారాన్ని వైసీపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వివేకా హత్య గురించి ఇక్కడ మాట్లాడవద్దని వైసీపీ కార్యకర్తల ఆందోళన చేపట్టగా ఎందుకు వివేకా హత్య గురించి మాట్లాడకూడదని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తమ్మీద వైఎస్ కుటుంబం నిట్టనిలువునా చీలిపోవడం వైఎస్ అభిమానుల్లో తీవ్ర గందరగోళానికి కారణమవుతోంది. వైఎస్ వివేకాతో సాన్నిహిత్యం ఉన్న జిల్లా నేతలు ఈ ఎన్నికల్లో ఎటు మొగ్గు చూపాలో అర్థం కాక దిక్కులు చూస్తున్నారంట. మరి ఈ ఫ్యామిలీ వార్ ఎటు నుంచి ఎటు దారి తీస్తుందో చూడాలి.

## ఆంధ్రులంతా మేలుకోవాలి

**నంద్యాల, మే 3 :** రాష్ట్రంతో మూడు ముక్కలాట ఆడిన జగన్‌ను ఇంటికి పంపించాలని, ఆంధ్రులంతా మేలుకోవాలన్నారు. 'యువగళం' సభలో భాగంగా యువతపై లోకేశ్ వరాలజల్లు కురిపించారు. విశాఖకు ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంటు విధానాన్ని అమలు చేసి, విదేశీ విద్యా దీవెన పథకాన్ని మళ్లీ తీసుకువస్తామన్నారు. శుక్రవారం నంద్యాలలో నిర్వహించిన 'యువగళం' సభకు లోకేశ్ హాజరయ్యారు. ఈ సభకు యువతీ యువకులు భారీగా తరలివచ్చారు. యువతతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. అన్ని రంగాల్లో కలిపి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. ఐదేళ్లలో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేస్తామని లోకేశ్ యువతకు హామీనిచ్చారు. ప్రజల ఆస్తులను కొట్టేసేందుకు జగన్ పెద్ద కుట్ర చేశాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఆరోపించారు. తాతముత్తాతలు ఇచ్చిన ఆస్తుల పాసుబుక్కులపై జగన్ ఫొటో వేయించుకుని, ఆస్తులు కొట్టేసేందుకే ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చాడని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసి ప్రభుత్వ స్థలాలు, సచివాలయాలు, అసెంబ్లీ, చివరికి మనం నడిచే రోడ్లను కూడా జగన్ తాకట్టు పెట్టేశాడన్నారు. యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'టీడీపీ అధికారంలో ఉన్నపుడు ప్రతిరోజూ పెట్టుబడుల వార్తలు కనిపించేవి. కానీ ఒక్క అవకాశం అంటూ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఉద్యోగాలు, ఉపాధి పూర్తిగా కరువయ్యాయి. రాష్ట్రాన్ని అప్పుల మయం చేశాడు. ప్రభుత్వానికి చెందిన స్థలాలు, సచివాలయాలు, అసెంబ్లీ, చివరికి మనం నడిచే రోడ్లను కూడా తాకట్టు పెట్టేశాడు' అని మండిపడ్డారు. వైసీపీ పాలనలో రాష్ట్రం గంజాయి వనంలా తయారైందని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయిని అరకులో పండించి వీధివీధినా అమ్ముతున్నారని, ఆ సొమ్మంతా తాడేపల్లి కొంపకు వెళ్తోందన్నారు. తాను పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి చంద్రబాబు, పవనన్నకు చెబితే.. ప్రజలను ఆదుకునేందుకు కూటమి మేనిఫెస్టోను తెచ్చారన్నారు. 'కూటమి మేనిఫెస్టోకు బీజేపీ అనుమతి లేదని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి మేనిఫెస్టో ఉంటుంది. ఎన్డీయే మిత్రపక్షాలు ఉన్నచోట్ల ప్రత్యేక మేనిఫెస్టో ఉంటుందని బీజేపీ అగ్రనేతలు ఇప్పటికే ప్రకటించారు. కూటమి మైనారిటీలకు అనుకూలంగా ఉండదని కూడా వైసీపీ ప్రచారం చేస్తోంది. వాజ్‌పేయి హయాంలో, 2014లో బీజేపీతో పొత్తు పెట్టుకున్న సమయంలో కూడా మైనార్టీలకు టీడీపీ అనేక పథకాలు తీసుకువచ్చింది. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనార్టీల మీద దాడులు పెరిగిపోయాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక జగన్ చేసిన తప్పులను సరిదిద్దుతాం. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తాం. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బైరెడ్డి శబరి, ఎన్ఎండీ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## జనసేన నాయకుడి కుటుంబంపై దాడికి ఖండన

**అవ్వాతాతల ప్రాణాలు పణంగా పెట్టి రాజకీయాలా?**


**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి**



**అక్షర విజేత చిలకలూరిపేట** చిలకలూరిపేట:వైసీపీ పాలన అంతమయ్యే చివరి రోజుల్లోనూ వారి దౌర్జన్యాలకు అంతేలేకుండా పోతుందని, బందరులో ఎన్నికల ప్రచారం సందర్భంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన జనసేన నాయకుడు కర్రి మహేష్, కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడటం అమానుషమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకర్ల తో మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. తనకు ఎదురేముంది అన్నట్లు పట్టపగలే దాడులకు ఉసిగొల్పుతున్నారని మండి పడ్డారు. బందరు విశ్వబ్రాహ్మణ కాలనీలో గురువారం నిర్వహించిన ప్రచారంలో పేర్ని కిట్టూ ప్రోత్సాహంతో ఆయన అనుచరవర్గం జనసేన నాయకుని ఇంటి వద్ద విధ్వంసం సృష్టించి, మహిళలు, కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని, దాదాపు మూడు గంటల పాటు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులను సృష్టించినా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండగా పేర్ని అనుచర వర్గాల దాడులు శ్రుతిమించుతున్నా పోలీస్ శాఖ ఏంచేస్తోందని ప్రశ్నించారు.అవ్వాతాతల ప్రాణాలు పణంగా పెట్టి రాజకీయాలా?జగన్ అనుకున్నంత పనీ చేశారని,. పింఛనుదారుల ప్రాణాలను పణంగా పెట్టే కుట్రను యథేచ్ఛగా నడిపారని మండి పడ్డారు. వారి చేతికి నగదు సజావుగా అందకుండా చేసి ముప్పుతిప్పలు పెట్టారని ఆరోపించారు. . ఇంటింటికీ పింఛను పంపిణీ చేసే సులువైన అవకాశమున్నా...వారు సుదూరంలో ఉండే బ్యాంకుల వద్దకు వెళ్లి గంటల తరబడి క్యూలైన్లలో పడిగాపులు కాసేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 1.35 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పింఛన్ల పంపిణీకి తేలికైన మార్గం ఉన్నా కాలదన్నారని, గత నెలలో గ్రామ, వార్డు సచివాలయాల వద్దకు పింఛనుదారుల్ని రప్పించినా రెండు రోజుల్లోనే 90 శాతంపైగా పంపిణీ పూర్తవడంతో ఈ సారి సచివాలయాలకు, బ్యాంకులకు పదే పదే తిప్పించి మరిన్ని ఇక్కట్లకు గురిచేసేలా ఎత్తుగడ వేసి అమలు చేశారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛనుదారుల్ని జగన్ ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలో అన్నీ పెట్టారని, దివ్యాంగులు, నడవలేని వారికి ఇంటింటికీ పంపిణీ చేస్తామని ప్రకటించి చాలా చోట్ల వారినీ బ్యాంకుల వద్దకు రప్పించి కష్టాలకు గురిచేశారని మండి పడ్డారు. ప్రజల ఆకాంక్షలతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కానుందని, ప్రతి ఒక్కరి సమస్యలు తొలగి పోనాన్నాయని భరోసా ఇచ్చారు.

## పౌరులు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించిన నాడే మంచి సేవలు..

**డాక్టర్ కొమ్మినేని వీర శంకర్..**



**అక్షర విజేత చిలకలూరిపేట** ప్రజా మ్యానిఫెస్టో కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటు అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పౌరుడు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను గుర్తించిన నాడే మంచి సేవలు అందుతాయని డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ అన్నారు.ఈనెల 13వ తేదీన ఓటింగ్ ప్రక్రియ ముగుస్తుందని, ఆ తరువాత రోజు నుండి అదే ఓటు మన భవిష్యత్తును వచ్చే ఐదు సంవత్సరాలు నిర్దేశిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.నేను ఒక్కడినే ఓటు వేయకపోతే ఏమవుతుందిలే అనే నిర్లక్ష్య భావనను విడనాడాలని డాక్టర్ కొల్లా అమర్ అన్నారు.
దేశ పౌరుడిగా ఓటు వేయటం నా కనీస బాధ్యత అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తించాలని సాయి చాణిక్య స్కూల్ డైరెక్టర్ బాలాజీ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా మ్యానిఫెస్టో కమిటీ కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు..

# స్టూల్ గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధిని కాంక్షించండి

**సత్తెనపల్లి స్వతంత్ర అభ్యర్థి షేక్ జకీరియా**



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:**నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో జన్మించి,ఇంజనీరింగ్ విద్యనభ్యసించి పేదలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాలలో అడుగు పెడుతూ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ జకీరియాకు నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలిచి, మే 13 న జరుగు పోలింగ్ రోజు అమూల్యమైన పవిత్రమైన ఓటు ఈవిఎంలో 12 నెంబరులో స్టూల్ గుర్తుపై వేసి జకీరియాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్తెనపల్లి నియోజకవర్గం ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జకీరియా మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ప్రతి ఏట 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందించుట,1000 పడకల ఆసుపత్రి ఏర్పాటు.ప్రతి ఆడ బిడ్డ పెళ్లికి చీర,సారె కింద బంగారపు ఉంగరం లేదా తాళిబొట్టు,డ్వాక్రా గ్రూపు మహిళలకు స్వయం ఉపాధి కోసం 5 నుండి 10 లక్షల రుణం,60 ఏళ్లు దాటిన వృద్ధులకు ఆర్టిసిలో ఉచిత ప్రయాణం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 1,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ, నియోజవర్గంలో గుంతలు లేని రహదారుల నిర్మాణం, సత్తెనపల్లి పిడుగురాళ్ల హైవే పూర్తి చేయడం. నియోజవర్గంలో ప్రతి ఇంటికి నాణ్యమైన సోలార్ విద్యుత్ అందించుట. రైతులకు వ్యవసాయ బోర్లు ఉచితంగా వేయుట , నిరుద్యోగులకు ఉపాధి కల్పించుట, పరిశ్రమలకు 50 శాతం రాయితీ ఇచ్చుట. నిరుద్యోగులకు 5 వేల భృతి అందించుట,అనాథ పిల్లలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించుట. ఒక్కో రైతుకు లక్ష రుణం అందించుట.ఆటోనగర్ ఏర్పాటు చేయుట. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టుట. ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేయుట, ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయటం.దేవాలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించుట. పదో తరగతిలో 500 పైన మార్కులు వచ్చిన వారికి కాలేజీలో ఉచిత సీటు, డయాలసిస్ పేషెంట్లకు నెలకు పదివేలు. నియోజవర్గంలో ఇంటర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం. ముస్లిం మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల ఆర్థిక సహాయం. వికలాంగులకు కృత్రిమ కాళ్లు చేతులు అందించుట వంటి అనేక కార్యక్రమాలు చేస్తామని హామీ ప్రజలకు హామీ ఇచ్చారు.

# టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలు గల్లంతు

**వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట**

**ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్ నాయుడు**

**సొలసలో కావటికి అడుగడుగున జననీరాజనాలు**

**పార్టీ నాయకులతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం**



**అక్షర విజేత సొలస** కూటమి నేతలు చంద్రబాబు, పవన్‌ల మాటలు నమ్మి టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ గల్లంతవుతాయని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. మండలంలోని సొలస గ్రామంలో శుక్రవారం రాత్రి ఆయన పర్యటించారు. పార్టీ నాయకులు కావటికి బ్రహ్మరథం పట్టారు. గ్రామ ప్రారంభం నుంచే పార్టీపతాకాలతో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ..భారీ బాణాసంచా కాలుస్తూ..డీజే, తీన్‌మార్ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులిస్తూ..పూలవర్షం కురిపిస్తూ సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలోని వృద్ధుల్ని, దివ్యాంగుల్ని, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రచార విజయరథంపై పార్టీ శ్రేణులతో ఎక్కి ప్రచారం చే శారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ యుగయుగాల నుంచి పెత్తందార్ల చేతుల్లోనే అధికారం ఉందని, తరతరాలుగా వారి వారసత్వంలోనే అది కొనసాగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పెత్తందారీ వ్యవస్థకు స్వస్తి పలకాలన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కుల్ని పేదలందరికీ దక్కేలా చేసి వారి తలరాతల్ని మార్చేసిన ఘనుడు సీఎం జగన్ అన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో తమ అవసరాలకో.. ప్రభుత్వ పథకాల లబ్ధి కోసమో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఏనాడైనా పెత్తందార్ల వద్దకు వెళ్లి చేతులు కట్టుకుని అభ్యర్థించుకున్న సందర్భం ఒక్కటైనా ఉన్నదేమో గుర్తు చేసుకోవాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోని జన్మభూమి కమిటీ సభ్యులు మాదిరిగా ఏ పార్టీ నాయకుడైనా సిఫార్సు అవసరం అయిందా అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలందరి అభ్యున్నతే సీఎం జగన్ ఏకైక ఎజెండా అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక పరమైన అభివృద్ధిని సాధించేలా చేయడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని తెలిపారు. సచివాలయం వాలంటీర్లు ఏర్పాటు చేసి నేరుగా మీ ఇంటి ముంగిటికే సంక్షేమ పాలను తీసుకువచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు నుంచి వచ్చి ఏ రాజకీయ వారసత్వం లేని తనకు కార్యకర్త నుంచి మేయర్‌గా, నేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా, అలాగే అనిల్ కుమార్‌ను మంత్రి హెూదా కల్పించిన ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టిన మహనీయుడు సీఎం జగన్ అన్నారు. అన్ని కులాలు, మతాలకు సముచిత స్థానం కల్పిస్తూ..పెత్తందార్ల వద్ద వారి గౌరవాన్ని భంగం కలగకుండా కాపాడుతున్న ప్రజారక్షకుడు సీఎం జగన్ అన్నారు. ఏ చిన్న పనికోసమైనా పనులు మానుకొని, మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్, వ్యవసాయ, ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి వేచి చూసే పరిస్థితి నుంచి ఆయా సేవలన్నీ గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థల ద్వారా నేరుగా ఇంటి ముంగిటకే తెచ్చి సేవలందించిన పేదలపక్షపాతి జగనన్న అన్నారు. ప్రజలు తమ ఇళ్లల్లోని బ్యాంక్ పుస్తకాలను తెరచి చూడండి..టీడీపీ, వైఎస్సార్‌సీపీ హయాంలో ఎంత మేలు జరిగిందో బేరీజు వేసుకోవాలన్నారు. కులమతాలు చూడకుండా ప్రతి ఇంటికి సంక్షేమ, అభివృద్ధి ఫలాల్ని అందించి ఆర్థిక స్థిరాత్వాన్ని కల్పించిన జగనన్నకు అండగా ఉండి మరోమారు ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కూటమి పేరితో వచ్చే టీడీపీ పెత్తందార్ల వ్యవస్థకు స్వస్తి పలకాలన్నారు. ప్రగతి సారథి జగనన్నకే పట్టం కట్టాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, మాజీఎంపీపీ ఎంవీబాలచంద్రారెడ్డి, ఎంపీపీ ఝాన్సీ సాగర్, గ్రామపార్టీ అధ్యక్షుడు పాలూరి శ్రీనివాసరెడ్డి, నాయకులు మద్దూరి శివరామ కోటిరెడ్డి, సంజీవరెడ్డి, రాజశేఖరరెడ్డి, బాపతు ఎరుగూటి వేణుగోపాలరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, గుండ్లకుంట కోటిరెడ్డి, నాగార్జునరెడ్డి, సుంకిరెడ్డి పుల్లారెడ్డి ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనపర్రులో ప్రత్తిపాటి తనయుడు శరత్ ఇంటింటా ప్రచారం

**అక్షర విజేత కనపర్రు** రాష్ట్రంలో లక్షలమంది యువత ఎదురుచూస్తోన్న కలల కొలువులు రావాలన్నా, అందరి భవితకి భరోసా ఇచ్చే నైపుణ్యాభివృద్ధి ఢోకా లేకుండా ఉండాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్. యువత సంక్షేమ కోసం అయన ఎంతో ఆలోచించి కూటమి మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలతో రాష్ట్ర యువతలో ప్రతిఒక్కరికీ మేలు జరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం నాదెండ్ల మండలం కనపర్రులో తన తండ్రి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు శరత్ . ఈ సందర్భంగా చేపట్టిన ప్రచార కార్యక్రమంలో ప్రజలు అడుగడుగునా శరత్‌కు బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన శరత్ కూటమి మేనిఫెస్టోలో పెట్టిన 20లక్షల ఉద్యోగాలతో పాటు, అవి వచ్చే వరకు ఇస్తామన్న నిరుద్యోగ భృతితో యువతపై ఆర్థికభారం తగ్గి ఉపశమనం లభిస్తుందన్నారు. నైపుణ్యశిక్షణకు కావాల్సిన కోర్సులు చేస్తూ వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. 2018లో చంద్రబాబు ప్రారంభించిన ముఖ్యమంత్రి యువనేస్తం ఎంతోమంది జీవితాల్ని మార్చిందన్నారు శరత్. నాడు ఎంతోముందు చూపుతో ఆలోచించి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తే జగన్ రెడ్డి వాటిని పాడు బెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు.

## భీమవరం చినపేట,23, 25 వార్డుల్లో కాంగ్రెస్ విస్తృత ఎన్నికల ప్రచారం

**భీమవరం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి అంకెం.సీతారామ్..!**

**అక్షరవిజేత ,భీమవరం** : పశ్చిమ గోదావరి జిల్లా ఇండియా కాంగ్రెస్ కుటమి బలపరిచిన భీమవరం చినపేట, 23, 25 వార్డుల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థి అంకెం.సీతారామ్ ఎన్నికల




ప్రచారం ఘనంగా నిర్వహిం చారు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఇండియా కూటమి కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం.సీతారామ్,మాట్లాడుతూ కేంద్రంలో మరియు రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. మే నెల13న జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. ప్రత్యేక హెూదా అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. దేశంలో బిజెపి అరాచక పాలనకు స్వస్తి పలకాలని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 9 గ్యారెంటీతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి పేద కుటుంబంలో మహాలక్ష్మి పథకం కింద మహిళకు నెలకి 8333 రూపాయలు ఇస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు, జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్, రాష్ట్ర కార్యదర్శి దుండి రవివర్మ, భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం రవికుమార్, భీమవరం మండల యూత్ అధ్యక్షులు మణికంఠ ముత్యం విజయకుమార్, పాకెర్ల.బాబ్జి కూరెళ్ళ సాయి వెంకట రామరాజు, సెల్విన్, రత్నమణి, బురుడి .వాసుదేవరావు,ముక్కోడి .వైకుంఠరావు డి .నాగు, కె.కృష్ణ, పతివాడ నాగరాజు, పి.సత్య నారాయణ, సిపిఎం సిపిఐ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రచారంలో జోరు పెంచిన ఉండి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివ....

**సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన...**

**అక్షరవిజేత,భీమవరం:** ఉండి నియోజకవర్గం సమస్యలపై



కలవపూడి శివ దృష్టి పెట్టారు.ప్రచారంలో ఓట్లు వేయ్యండి అనే కంటే సమస్య తీరుస్తాను నమ్మండి అంటు బరోసా ఇస్తున్నారు.ఆకివీడు మండలం పెదకాపవరంలో ప్రచారం నిర్వహించిన కలవపూడి శివ కాలువలు దుస్థితి చూసిచలించిపోయారువెంకయ్య వయ్యేరు వంతేన వద్ద పంట కాలువపరిశీలించిన కలవపూడి శివ గత రోజుల్లో చేసిన అభివృద్ధిని పనులను గుర్తు చేసారు..కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని గుర్రపుడెక్క, చెత్తతో పూడిపోయిందని తొలగింపు చర్యలు లేక మంచి నీరు సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు...ఈ రోజు రైతులు పరిస్థితి దయనీయంగా ఉందన్నారు..మంచినీరు సాగునీరు అందని పరిస్థితి నెలకొందని గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతి ఎడా కాలువలు ఎప్పటి కప్పుడు మరమ్మత్తులు చేయ్యించే వాడినని ఇప్పుడు ఎవ్వరు పట్టించు కోవడం లేదని ప్రజాప్రతినిదిగా ఇక్కడ ఉన్న వాళ్లు సమస్యలు గాలికి వదిలేసారని తెలిపారు..మరల మంచినీరు సాగు నీరుతో పాటు రైతులు సంతోషంగా ఉంటే విధంగా పూర్వ వైభవం తీసుకో స్తానన్నారు...చేసిన మంచిని మేలును గుర్తుపెట్టుకోని ప్రతిఒక్కరు సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# మారుతున్న సమీకరణాలు.

## దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉన్నమట్ల ఎలిజ

**అక్షర విజేత: చింతలపూడి** ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో భానుడి ప్రతాపం వేడివేడిగా ఉన్న తరుణంలో ఎన్నికల వేడి దానిని మించి ప్రజలను ఒక్కరి బిక్కిరి చేస్తుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉన్నమట్ల ఎలిజ కూడా చింతలపూడి నియోజకవర్గంలో పొలిటికల్ వేడిని పుట్టిస్తున్నారు. చింతలపూడిలో ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఉమ్మడి కూటమి అభ్యర్థులు ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధిస్తూ ప్రజలలో ఒక సందిగ్ధమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఓటర్లు అయోమయ పరిస్థితుల్లో ఉన్న తరుణంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలిజ ప్రచారంలో దూసుకు పోతున్నారు. పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల చింతలపూడి పర్యటన అనంతరం ప్రజల్లో మార్పు కనిపించింది. చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని అందునా ఎలిజ సిట్టింగ్ ఎమ్మెల్యే అవటం వంద పడకల ఆసుపత్రికి అంకురార్పణ చేసి పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేసి చివరి దశకు తీసుకురావడం,గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డాక్టర్. బి.ఆర్ .అంబేద్కర్ గురుకుల పాఠశాలను అధికారులతోనూ, ముఖ్యమంత్రితో మాట్లాడి దానిని పూర్తి చేసి



విద్యార్థులకు ఒక మంచి వాతావరణంతో కూడిన పాఠశాలను అందించిన ఘనత ఎలీజాదే, చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొరతగా ఉన్న వైద్యులను సిబ్బందిని నియమించిన ఘనత ఎలిజాకే దక్కుతుందని అటువంటి పట్టుదల ఉన్న వ్యక్తికి ఓటేస్తే చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంది అని, చింతలపూడి అభివృద్ధి నిరోధకలైన పెత్తందారులను ఎదిరించి పోరాడిన వ్యక్తి ఎలిజా అని అలాంటి వ్యక్తికే ఓటు వేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. ప్రజా నాడిని బట్టి చూస్తే మరల కాంగ్రెస్ అభ్యర్థి ఎలిజా మరల పీఠం ఎక్కబోతున్నారని ఆ నోట ఈ నోట వినిపిస్తున్న మాట.

## ఒక్కొక్క ఓటు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించబోతున్న ఎన్నికలివి

**చిలకలూరిపేట 19వ వార్డులో ప్రత్తిపాటి స్వాతి, రుద్రమదేవి ప్రచారం**

**అక్షర విజేత చిలకలూరిపేట** ఒక్కొక్క ఓటు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించబోతున్న నిర్ణయాత్మక ఎన్నికలుగా ప్రస్తుత సమరాన్ని పేర్కొన్నారు మాజీమంత్రి, కూటమి చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమార్తె డాక్టర్ స్వాతి. కూటమికి వేసే ప్రతి ఓటు అభివృద్ధి సంక్షేమం వైపు, వైకాపాకు పడే ప్రతిఓటు విధ్వంసం, అరాచకానికి లైసెన్స్ వైపే అన్న విషయాన్ని ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరీ ముఖ్యంగా యువత ఉద్యోగాలు ఇచ్చేవారు కావాలో, ఉద్యోగాలు అడిగితేఅరెస్టులు, అణిచివేతలకు పాల్పడిన నియంత వైపు ఉండాలో నిర్ణయించుకోవాల్సిన కీలక తరుణం ఈ ఎన్నికలన్నారు ఆమె. తండ్రికి మద్దతుగా శుక్రవారం చిలకలూరిపేట విస్తృత ప్రచారం నిర్వహించారు డాక్టర్ స్వాతి. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరి రుద్రమదేవితో కలిసి చిలకలూరిపేట పట్టణం 19వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు అనివార్యం అని ప్రతిఒక్కరు గమనంలో పెట్టుకోవాలన్నారు. ఇంట్లో అమ్మను, చెల్లెళ్లను కూడా అవమానించే వ్యక్తులు ఈ రాష్ట్రానికి పాలకులుగా



అసలు అవసరమా అని అంతా ఆలోచించాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావును, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రత్తిపాటి పుల్లారావు గెలిస్తే చిలకలూరిపేట అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తారని అన్నారు. పట్టణంలో మా నాన్న చేసిన అభివృద్ధిని గుర్తుంచుకోండి.. ఆయనకి ఓటు వేసి మరోసారి గెలిపించాలని స్వాతి అభ్యర్థించారు . కూటమి గెలుపుతో రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని, తద్వారా డిగ్రీలు, పీజీలు చేతబట్టుకుని ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వలస పోవాల్సిన అవస్థలు తప్పుతాయన్నారు డాక్టర్ స్వాతి.

## జగన్ రెడ్డి మళ్లీ వస్తే ప్రజాపంపిణీ వ్యవస్థ పెనుప్రమాదంలో పడినట్లే: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి భారీగా చేరికలు**

**అక్షర విజేత చిలకలూరిపేట** పొరపాటున ఎవరైనా వైకాపాకు ఓటేసి జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ప్రజాపంపిణీ పెనుప్రమాదంలో పడినట్లే అన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. అయిదేళ్ల జగన్ రెడ్డి పాలనలో పౌరసరఫరాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ ఎదుర్కొన్న పరిస్థితులే అందుకు నిదర్శనమన్నారు. నవరత్నాల పాలన అంటూ నవవిధమోసాలకు తెరలేపిన జగన్ ఏలుబడిలో తొలివేటు



పడింది తెల్లరేషన్ కార్డుల మీదే అన్న విషయం అంతా గుర్తు పెట్టుకో వాలన్నారు ప్రత్తిపాటి. శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలో పలు డివిజన్ల నుంచి అధికార వైసీపీ నేతలు పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. చిలకలూరిపేట 27వ డివిజన్‌లో షేక్ యాసిన్, నన్నీ, ఇంతియాజ్ ఆధ్వర్యంలో 80 మంది తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. 28వ డివిజన్ నుంచి తెలుగుదేశంపార్టీ నాయకుడు శీలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాపు కులానికి చెందిన నలుగురు ముఖ్య నాయకులతో పాటు వారి అనుచరులు తెలుగుదేశంలో చేరారు. మల్లెల రాజేష్ నాయుడు, గుంజి వీరాంజనేయులు ఆధ్వర్యంలో 13, 17 డివిజన్ల నుంచి 20 ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. 38వ డివిజన్ వైఎస్సార్ కాలనీలో 20 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. 29వ డివిజన్ నుంచి షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో నలుగురు నాయకులు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వారందరికీ ప్రత్తిపాటి పుల్లారావు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడి న ప్రత్తిపాటి వైకాపా 5ఏళ్ల పాలనలో పౌరసరఫరాల వ్యవస్థను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తా పరు. అనేకమార్గాల్లో గ్రామాల్లో, పట్టణాల్లో లక్షల తెల్లకార్డులు తొలగించారని, తద్వారా ప్రభుత్వ పథకాలకు దూరం చేసేందుకు కుట్ర పన్నారని దుయ్యబట్టారు ప్రత్తిపాటి. సంక్రాంతి, క్రిస్మస్‌కానుకలు ఎత్తివేశారు, రంజాన్ తోఫానూ అపేశారని. నెలవారీ రేషన్ అంటే బియ్యం తప్ప వేరే ఏమీ ఇవ్వని పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కందిపప్పు, పంచదార, గోధుమ పిండి వంటివేమీ పేదలకు అందకుండా చేశారన్నారు.

# ప్రజాసంక్షేమం జగన్ ఎజెండా...అధికారమే కూటమి ఎజెండా

**వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే కావటి శివనాగ మనోహర్ నాయుడు**

**ముమ్మరంగా నాదెండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం**

**వీధివీధిన ఘనస్వాగతం...**

**హారతులిస్తూ ఆహ్వానిస్తున్న అతివలు**

అక్షర విజేత నాదెండ్లఅధికారమే లక్ష్యంగా ఏర్పడ్డ అనైతిక కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ అని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో గురువారం పర్యటించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన కావటిని పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా గణపవరం నాదెండ్ల డొంకమార్గంలోని నందికొట్టురు విఘ్నేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. మహిళలు హారతులిచ్చి దిష్టితీశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి బీసీకాలనీ, రామాపురం కాలనీ, ఎస్టీ కాలనీ, చైతన్య నగర్, చినమాలపల్లి, అంబేడ్కర్ కాలనీల్లో అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామ కూడళ్లలో ప్రజల మధ్య ఉపన్యసించారు. రూ.38 కోట్ల సంక్షేమ, అభివృద్ధి పనుల లబ్ధి నాదెండ్ల గ్రామ ప్రజలకు చేకూరిందన్నారు. కూటమి పార్టీలకు ప్రజాసంక్షేమంతో పనిలేదని, వారికి కావాల్సింది అధికారం మాత్రమే అన్నారు. ప్రజల కోసం ఏం చేస్తామన్న విషయాన్ని విస్మరించి, జగన్‌ను గద్దెదించడమే కూటమి లక్ష్యమని చెప్పడం ప్రతిపక్ష పార్టీల కుట్ర రాజకీయం స్పష్టం అవుతుందన్నారు. ఇలాంటి కూటమి పార్టీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్ల కాలంలో పేదల కష్టాలను గుర్తించి కుల, మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించారని తెలిపారు. 2019 ముందు తర్వాత కాలంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు బేరీజు వేసుకుని తమకు మేలు చేసిన ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.



కూటమి కట్టి వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతల బూటకపు మాటల్ని నమ్మవద్దన్నారు. సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్ మరోమారు అధికారంలోకి వస్తేనే రానున్న ఐదేళ్ల పాటు పథకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే రావాలంటే, రాష్ట్ర ప్రజల అందరి మంచిని ఆకాంక్షించే మంచి మనసున్న జగన్‌మోహన్‌రెడ్డికి మీ చల్లని దీవెనలు అందించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. అలాగే మే 13న జరిగే ఎన్నికల్లో చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా పి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఫ్యాన్‌గుర్తుపై తమ పవిత్రమైన రెండు ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, ఏఎంసీ చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవి, నాదెండ్ల, గణపవరం సొసైటీ చైర్మన్లు మంగు ఏడుకొండలు, కురుగుట్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీలు యల్లారావు, ఏసమ్మ, అంకమ్మ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర, నాయకులు కాట్రగడ్డ రామకృష్ణ, కోనేటి నాగయ్య, నల్లమోతు రామారావు, పట్టాభి, పెదసాంబయ్య, చెంచురాజు, జి అప్పారావు, మిరియాల కోటయ్య, పుల్లగూర రమేష్, కాంద్రు శేషయ్య, దార్ల పరమేశ్వరరావు, కుంచాల రామారావు, నర్సయ్య, చంటి వెంకయ్య, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఎండపల్లిలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఇంటింటిప్రచారం.

అక్షర విజేత: చింతలపూడిఏలూరు జిల్లా. చింతలపూడి మండలం ఎండపల్లి గ్రామంలో గద్దె ప్రసాద్, గుత్తా కిషోర్, ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏలూరు ఎంపీ



కారుమూరి సునీల్ , చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు లనుగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంట్రు. రవి, నల్లపాటి వసంతం, ముదగాండ్ల భాస్కరరావు, బర్రె సత్యం, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి గెలుపు కోసం కుటుంబ సభ్యుల ప్రచారం..



అక్షరవిజేత,భీమవరం: రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గెలుపు కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం పట్టణంలోని 25, 26 వార్డులలో ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2004 నుండి 2009 వరకు, 2019 నుండి 2024 వరకు ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మంత్రి పదవిని సైతం త్యాగం చేసి భీమవరం కు జిల్లా కేంద్రాన్ని తెచ్చిన ఘనత గ్రంధి శ్రీనివాస్ కే దక్కుతుందని వారు పేర్కొన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్ ను, అదే మాదిరిగా ఎంపీగా గూడూరి ఉమాబాలను ప్రజలు గెలిపించి భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి పనిచేయాలని వారు కోరారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సతీమణి సత్య రాణి, కుటుంబ సభ్యులు భూవి శ్రీ, ప్రత్యూష, సుధా, పార్టీ సీనియర్ నాయకులు రాయప్రోలు శ్రీనివాసమూర్తి, జే సి ఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు, జట్ల రాంబాబు, కట్టా మధు, కోసిరెడ్డి బాలాజీ, కొమ్ము శ్రీను, పోతుల జక్రి, కొమ్ము ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. మహిళల నీరాజనం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గెలుపు కోసం కుటుంబ సభ్యులు ఇంటింట ప్రచారం చేయడంతో ప్రతి ఇంటి వద్ద మహిళలు వారికి నీరాజనాలు పలికారు.

## శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ



అక్షరవిజేత, శ్రీశైలం, లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ అనంతరం ఊయల సేవ నిర్వహించబడింది.

# అంజిబాబుకు మద్దతుగా నటుడు పృద్వీరాజ్ ఎన్నికల ప్రచారం....

**విశేష స్పందనతో సాగిన జనసేన ఎన్నికల ప్రచారం...**

అక్షరవిజేత,భీమవరం: దొంగల ప్రభుత్వం దోపిడీ ప్రభుత్వం జగన్ ప్రభుత్వాన్ని ప్రజలంతా తరిమికొట్టడం ఖాయమని, ప్రజా శ్రేయస్సు కోరే కూటమి రావడం తధ్యమని సినీనటులు స్టార్ క్యాంపైనర్ పృద్వీరాజ్ అన్నారు. భీమవరం పద్మాలయ థియేటర్ నుండి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కు మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. నటరాజ్ థియేటర్ సెంటర్ నుండి శ్రీవెంకటేశ్వర స్వామి వారి వీధి, ఉండి రోడ్డు, బాంబే స్వీట్స్ మీదుగా అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్, బంగారం షాపులు, తాలూకా ఆఫీస్ సెంటర్, మావుళ్ళమ్మ గుడి రోడ్డు, ఆదివారం బజార్ మీదుగా ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మీదుగా శిబిరం వరకు ప్రచారం నిర్వహించారు. జగన్ ని నమ్మితే అన్నింటా మునిగిపోవడమేనని, ఈ ఐదేళ్లలో ప్రజలంతా ఎంతో నష్టపోయారని, నియోజక వర్గంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం అందాలన్నా అది కేవలం ప్రజా నాయకుడు శాంతిపరుడైన అంజిబాబు వల్లే సాధ్యమని అన్నారు. వైసిపి పాలనలో భీమవరం నియోజకవర్గంలో అవినీతి అక్రమాలతో పరిపాలన గాడి తప్పిందని, ఆటు రాష్ట్రానికి, ఇటు భీమవరంకి పునర్వైభవం రావాలంటే టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో వైసిపి ప్రభుత్వం పేదలకు రూపాయి ఇచ్చి పది రూపాయలు లాగారని, అన్ని వర్గాలను ఆర్థిక సంక్షోభం లోకి నెట్టేశారని, మహిళలంతా ఒక్కసారి మీ గత కరెంట్ బిల్లులు ఇప్పుడు కరెంట్ బిల్లులు పోల్చి చూసుకోవాలని, 9 సార్లు మీకు చెప్పకుండా కరెంట్ చార్జీలు పెంచిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. రాబోయేది టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి



ప్రభుత్వమేనని, మన ప్రభుత్వంలో సూపర్ 6 పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా అండగా ఉంటాయని అన్నారు. జులైలో రూ 7 వేలు పింఛన్ ఇస్తాం . మాజీ ఎమ్మెల్యే అంజిబాబుపదేళ్లలో భీమవరం అభివృద్ధిస్థాయిని పెంచానని, ఈ ఐదేళ్లలో భీమవరంలో అభివృద్ధి శూన్యమని, మరోసారి తనకు అవకాశం ఇస్తే భీమవరం అభివృద్ధిని మరింత చేస్తానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. వృద్ధాప్య ఫించన్లు ప్రతినెలా రూ 4 వేలు అందిస్తామని, అధికారంలోకి రాగానే జులైలో మూడు నెలలవి కూడా కలిపి ఒకేసారి రూ 7 వేలు పింఛన్ అందిస్తామని, సామాజిక ఫించన్లు సైతం ప్రతినెల ఇంటి వద్దకే అందిస్తామని అన్నారు. అసలైన సంక్షేమం, అభివృద్ధి కలిసిన పాలనను ప్రజలకు అందిస్తామని, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, జనసేన మండల అధ్యక్ష, కార్యదర్శులు మోకా శ్రీను, కత్తుల నిలేంద్ర, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానూలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# భీమవరం రూరల్ గొల్లవానితిప్ప గ్రామములో జనసేన టీడీపీ కూటమి ఆద్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం....

**గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలం.**

**తాగునీరు పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థలపై నిర్లక్ష్యం....**

అక్షర విజేత ,భీమవరం:జనసేన టిడిపి బిజెపికూటమి ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పులపర్తి.రామాంజనేయులు (అంజిబాబు) మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ కొటికలపూడి. గోవిందరావు ఆదేశాల మేరకు స్థానిక గొల్లవానితిప్ప గ్రామములో జనసేన టీడీపీ కూటమి ఆద్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు గ్రామంలోని ప్రతి ఇంటికి సమస్యలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామ అభివృద్ధి అనేది టిడిపి హయాంలోనే జరిగిందిభీమవరం గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పనలో జగన్ ప్రభుత్వం విఫలమైందని, గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం వ్యవస్థలపై నిర్లక్ష్యం వహిస్తుందని



అన్నారు. భీమవరం నియోజవర్గ అభివృద్దే ధ్యేయంగా పదేళ్ల పాలన చేశామని, ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే భీమవరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. రాక్షస అరాచక పాలనతో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారని, ఇక ఆ పాలనకి స్వస్తి చెప్పడానికి కూటమి ఏర్పడిందని, కూటమి విజయం తథ్యమని అన్నారు. రానున్న రోజులన్నీ మంచి రోజులేనని, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జనసేన టిడిపి బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అంజి బాబును గెలిపించాలని కోరారు కార్యక్రమంలో రాయలం గ్రామ టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు మరియు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పవన్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందాం.

గ్లాస్ గుర్తుకు ఓటు వేసి భీమవరాన్ని గెలిపించు కుందాం ...పార్టీ జిల్లా అధ్యక్షుడు చినబాబు...

నరసింహా స్వామి, సూరిబాబు ఆధ్వర్యంలో 26వ వార్డుకు చెందిన 48 మంది యువత జనసేనలోకి చేరిక...




**అక్షరవిజేత,భీమవరం:** జనసేన అధినేత పవన్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందామని, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి భీమవరాన్ని గెలిపించుకుందామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు (చినబాబు)అన్నారు. భీమవరం 26వ వార్డుకు చెందిన 48 మంది యువత కట్టా నరసింహాస్వామి, మాజీ కౌన్సిలర్ వానపల్లి సూరిబాబు ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చినబాబు,పార్టీ పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్ సమక్షంలో జనసేనలోకి చేరారు. వారికి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. చినబాబు మాట్లాడుతూ మరో 10 రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని, యువత ఆలోచించి మంచి నిర్ణయంతో జనసేనకు ఓటు వేయాలని, రాష్ట్ర భవిష్యత్ మారాలంటే యువతతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాయణం శ్రీనివాస్, ఎస్ ఎస్ గిరి, యార్లగడ్డ రాము, సాయి, అయ్యప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## స్వామివారి చందనోత్సవ టికెట్ల విక్రయం ప్రారంభం



**అక్షర విజేత సింహాచలం::** సింహగిరిపై వెలసిన శ్రీశ్రీశ్రీ సింహాద్రి అప్పన్న స్వామి నిజరూప దర్శనం, చందనోత్సవం సందర్భంగా కొండపై అధికారులు భక్తుల సౌకర్యార్థము సన్నాహాలు చేస్తున్నారు, ఈ సందర్భంగా స్వామివారి చందనోత్సవ టిక్కెట్ల విక్రయాలను సింహగిరిపై ఏర్పాటు చేసిన కౌంటర్లో దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మొదటి టిక్కెట్ కొనుగోలుదారుడైన భక్తులకు తన చేతుల మీదగా అందజేశారు, శుక్రవారం నుండి టిక్కెట్లు విక్రయాలు ప్రారంభమవగా అవి ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, 300 రూపాయలు వెయ్యి రూపాయల టికెట్లు ఏడవ తేదీ వరకు ఈ క్రింది తెలియజేసిన బ్యాంకులలో లభించునని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. యూనియన్ బ్యాంక్ సింహాచలం, మహారాణిపేట, అక్కయ్యపాలెం బ్రాంచ్ లలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-సింహాచలం, సాలిగ్రామపురం (అక్కయ్యపాలెం బ్రాంచ్) బిర్లా జంక్షన్, మరియు కొండపైన పాత విఆర్వో ఆఫీస్ వద్ద లభించునని ఈవో తెలిపారు.



# శాలివాహనుల అభ్యున్నతి, అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే...

వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు

అక్షర విజేత చిలకలూరిపేట

కుమ్మర, శాలివాహన ప్రజాపతుల ఆత్మీయ సమావేశం

బ్యాంక్ కాలనీలో నిర్వహణ..ముఖ్య అతిధిగా కావటి హాజరు

వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు తెలిపిన సంఘం

సమస్యల్ని చెప్పుకున్న శాలివాహనులు

పరిష్కరించి అండగా నిలుస్తామంటూ హామీ ఇచ్చిన కావటి

నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన సామాజిక వర్గం

2014 ఎన్నికల సమయంలో ఎస్టీ జాబితాలో శాలివాహనుల్ని, వడియరాజుల్ని చేర్చి వారికి రిజర్వేషన్ కల్పించి ఆదుకుంటామని టీడీపీ చంద్రబాబు అబద్ధపు హామీలిచ్చి వంచించారని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో కుమ్మర. శాలివాహన, ప్రజాపతుల సంఘం ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో కావటి మనోహర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. టీడీపీ చంద్రబాబు కుమ్మర్లను, వడియ రాజులను ఎస్టీ జాబితాలో చేర్చుతామంటూ వారిని ఓటు బ్యాంకుగా మలుచుకొని దారుణంగా వంచించారు. 14 ఏళ్ళు సీఎంగా పాలన సాగించాలని గొప్పలు చెప్పే చంద్రబాబు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏనాడైనా అమ్మబడి ఆసరా చేయూత తదితర సంక్షేమ పథకాలలో ఏ ఒక్కటైనా ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క మంచి చేయని చంద్రబాబు ఎన్నికల సమయంలో మాత్రం 36 పేజీల మ్యానిఫెస్టోలో అలవికాని హామీలు ఇచ్చి మరో మారు ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారు. కూటమి అంటూ బూటకపు హామీలను ఇచ్చి ప్రజల కు మోసం చేసే నైజం తనది కాదన్నారు. జగన్ తమ్ముళ్ళమైన నరసరావుపేట ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి తాను ఏదైతే చెబుతామో అదే చేస్తామని స్పష్టం చేశారు. బీసీ కులాల్లో అత్యంత వెనుకబాటు ఉన్న వారిలో కుమ్మర్లు నాయి బ్రాహ్మణులు ఉన్నారని, తమ ప్రభుత్వంలో అన్ని వర్గాలతో పాటు ఈ రెండు కులాలకు కూడా జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులు కుమ్మర్లు భూమి తల్లిని నమ్ముకున్న బిడ్డలేనని వారి అభ్యున్నతి కోసం వైఎస్సార్‌సీపీ ఎప్పుడు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

ఏపీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు మాట్లాడుతూ...

2019 కి ముందు బీసీలకు రాష్ట్రంలో ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక బీసీల్లోని వివిధ కులాలకు ప్రాధాన్యత నిస్తూ 36 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. 75 ఏళ్ల భారతావనిలో బీసీల సంక్షేమం అభ్యున్నతికి పూలుకుంది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమే అన్నారు. 1952లో



అమలైన రాజ్యాంగంలోని హక్కులను గౌరవించి అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వం దే అన్నారు. పల్నాడు జిల్లా లో అత్యధిక శాతం బీసీలు ఉన్నప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమే పల్నాడు జిల్లా ఎంపీ అభ్యర్థి టిక్కెట్‌ను బీసీ అయిన అనిల్ కుమార్ యాదవ్‌కు ఇచ్చి జగనన్న బీసీలపై ఉన్న ప్రేమను చాటుకున్నారన్నారు. ఎంతో దార్శనికత కలిగిన జగన్‌మోహన్‌రెడ్డిని బీసీలంతా అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌ను ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సభ్యాధ్యక్షులు, ఏపీ కుమ్మర యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ ....సుధీర్ఘ కాలంగా టీడీపీ ప్రభుత్వం కుమ్మర్లను ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకొని వారి అభ్యున్నతిని పట్టించుకోలేదన్నారు. ఆ పార్టీ నేత చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుమ్మరులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వంటి ఏ ఒక్క పదవినైన కేటాయించలేదన్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫెడరేషన్ ఏర్పాటు చేశారని, ఆ తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవి, రెండు ఎమ్మెల్సీలు, ఒక ఎమ్మెల్యే పదవులను సైతం ఇచ్చి రాజకీయంగా గొప్ప హోదాను కల్పించారన్నారు. అలాగే తొలితెలుగు కవయిత్రి శాలివాహనకు చెందిన మొల్లమాంబ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించేలా జీవోను తెచ్చి వారికి సముచిత స్థానం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీదే అన్నారు. నియోజకవర్గంలో సామాజిక వర్గానికి చెందిన 8వేల ఓట్లు ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన తమకు రానున్న రోజుల్లో వార్డు కౌన్సిలర్లు, నామినేట్ పోస్టులు, పనుల్లో వాటిల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సభాముఖంగా విన్నవించారు. మట్టి గుంటల జీవో1056ను సక్రమంగా అమలు చేసి వృత్తిదారులకు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో కొమరవెల్లిపాడు సొసైటీ చైర్మన్ కొండవీటి ఆంజనేయులు, నియోజకవర్గ శాలివాహన సంఘం అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ నిడమానూరి హనుమంతరావు, సంఘం కోశాధికారి ప్రత్తిపాటి నాగరాజు, నుదురుపాడు గ్రామ సర్పంచ్ గొట్టం చౌదయ్య ప్రసంగించిన వారిలో ఉన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ నాంపల్లి పూర్ణిమ, చెంఘీజ్‌ఖాన్‌పేట మాజీ ఎంపీటీసీ సభ్యులు చాతరాజుపల్లి శ్రీనివాసరావు సంఘం నాయకులతో కలిసి కావటిని ఘనంగా సన్మానించి తమ సంపూర్ణ మద్దుతును తెలిపారు.

# భీమవరం నియోజకవర్గంలో కాంగ్రెస్, సి.పి.ఎం సి.పి.ఐ నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం...

భీమవరం నియోజవర్గం గునుపూడి, తాడేరు, బేతపూడి, కంసాలి బేతపూడి జొన్నలగరువు, తుందుర్రు వీరవాసరం మండలం మత్స్యపురి,బొబ్బనపల్లి వీరవాసరం

ఎన్నికల ప్రచారం....

విశేష స్పందన తో సాగిన కాంగ్రెస్ ప్రచారం....

**అక్షరవిజేత,భీమవరం**కేంద్రంలో అధికారం చేపట్ట బోయేది ఇండియా కూటమి ఖాయమని భీమవరం అసెంబ్లీ అభ్యర్థి అంకెం సీతారామ్ గురువారము గునుపూడితాడేరు, బేతపూడికంసాలి బేతపూడి,జొన్నలగరువు,తుందుర్రు,వీరవాసరంమండలం ,మత్స్యపురి,బొబ్బనపల్లి,వీరవాసరం పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా గ్రామాలలో మంచినీటి సమస్యఅధికంగాఉందికాంగ్రెస్.పార్టీఅధికారం లోకిరాగానే భీమవరం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామనిఅన్నారు.ఈ సంద ర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మే నెల 13 జరగబోయేఎన్నికలలో ఇండియా కూటమివిజయం సాధిస్తుందని అన్నారు.దేశంలో బిజెపి చేస్తున్న అరాచక ప్రభు త్వం వల్ల ప్రజలు విసుగు చెందారు కాంగ్రెస్ పార్టీ అధికారంతీసుకోవాలని ఆయన అన్నారుకాంగ్రెస్ పభుత్వంచేపట్టిన 9గ్యారెంటీలనుప్రజలకుమేలుజరుగుతుందనిఆయనఅన్నారు.ప్రతి పేద కుటుంబంలో ఒక లక్ష మహాలక్ష్మి పథకం కింద మహిళకు 8333 వేల రూపాయలు ప్రతి నెల మరియు రైతు భరోసా క్రింద రైతు పెట్టుబడి మీద 50 శాతంతో మద్దతు ధర ఉపాధి హామీ పథకం కింద కూలి రోజుకి 400 రూపాయలు వృద్ధులకు



వితంతువులకు 4000 పెన్షన్ మరియు వికలాంగులకు 6000 రూపాయలు నెలవారి పెన్షన్ రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రత్యేక హోదా10సంవత్సరాలు గ్యారెంటీ ఇల్లు లేని వారికి 5 లక్షలరూపాయలతో పక్క ఇల్లు ఉచిత విద్య కేజీ టు పీజీ ఈ తొమ్మిది గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం ఆయన తెలియజేశారు.బిజెపి పాలనలో ప్రజలకే భద్రత లేదనిఅన్నారు.వెనకబడినవర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకీ రావాలనిఆయన అన్నారు.ఈకార్యక్రమంలోభీమవరంనియోజకవర్గం,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిఅంకెం.సీతారామ్ ,పశ్చిమ గోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింత గుంటమహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి.రవివర్మ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంఠ ముత్యం విజయకుమార్,పాకెర్ల .బాబ్జికూరెళ్ళ .సాయివెంకటరామరాజు నల్లి.రాజేష్ కాంగ్రెస్ సిపిఎం సిపిఐ కార్యకర్తలుపాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అతిరాత్ర మహాయగ యజ్ఞశాల నిర్మాణ రాట ముహూర్తం...

### ఈనెల 15 నుంచి అతిరాత్ర మహాయగాలు

**అక్షరవిజేత,భీమవరం:** రాజా శ్యామల, దశమహా విద్య సహిత 'అతిరాత్ర మహాయగ యజ్ఞశాల నిర్మాణ రాట సుముహూర్త కార్యక్రమాన్ని గురువారం ఉదయం 9.42 నిమిషాలకు వేదిక్తంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. యజ్ఞ కర్త బ్రహ్మశ్రీ జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడుతూ పురాణకాలం నుంచి యజ్ఞయాగాలు లోక శాంతి కోసం నిర్వహిస్తూ వస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇదే ప్రాంతంలో ఈనెల 15 నుంచి 25వ తేదీ వరకు శ్రీఉమా రామలింగేశ్వర ట్రస్ట్ (నెలమూరు) ఆధ్వర్యంలో రాజా శ్యామల, దశమహా విద్య సహిత 'అతిరాత్ర మహాయగం' నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికి పట్టణ ప్రముఖులు, దాతలు, డిఎన్నార్ కళాశాల యాజమాన్యం, గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ తదితర ప్రముఖుల సంపూర్ణ సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. డిఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ (బాబు), ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు మాట్లాడుతూ మన భీమవరంలో డిఎన్నార్ క్రీడా మైదానంలో ఎన్నో యజ్ఞాలు నిర్వహించామని, ఈ అతిరాత్ర మహాయాగం మన ప్రాంతానికే నూతనమైన యజ్ఞమని, అందరూ విచ్చేసి యజ్ఞంలో పాల్గొని ఆ స్వామివార్ల, అమ్మవార్ల అనుగ్రహం పొందాలని కోరారు. యాగ



సంచాలకులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి టిటిడి నుంచి, కర్ణాటక రాష్ట్రం నుంచి వేద పండితులు ఈ యజ్ఞంలో పాలుపంచుకుంటున్నారని, ఉదయం నుంచి రాత్రి వరకు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక ప్రవచనాలు సంగీత భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 15న ఉదయం 7.45 నిమిషాలకు అతిరాత్ర మహాయగం ప్రారంభమవుతాయని, 11 రోజులపాటు 26 మంది రుత్వికులచే 4 విభాగాల్లో యాగాలు జరుగుతాయని, 25న శౌత్ర స్మార్త పుత్రకామేష్టి యాగం నిర్వహిస్తున్నామని అన్నారు. కళాశాల పాలకవర్గ సభ్యులు పి రామకృష్ణంరాజు, కొత్తపల్లి శివరామరాజు మాట్లాడుతూ ఈ యాగాలను జయప్రదం చేయాలని కోరారు.

# భీమవరం జిల్లా కేంద్రం కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేశా.....

### కరోనాలో ప్రతిపక్షాలు ప్రజలను ఎందుకు పట్టించుకోలేదు.

### రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్...!

**అక్షరవిజేత,భీమవరం:** భీమవరం జిల్లా కేంద్రం చేయడం కోసం మంత్రి పదవిని సైతం వదులుకుని నా స్వలాభం కంటే భీమవరం అభివృద్ధి ముఖ్యమని భావించానని ప్రజల ఆశీస్సులు ఉంటే మంత్రి పదవి ఎప్పుడైనా వస్తుందని, కాని జిల్లా కేంద్రం ఒక్కసారే వస్తుందని ఇది భీమవరం ప్రజలకు వరంగా అందించాలని పనిచేశానని ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ అన్నారు. గురువారం భీమవరం పట్టణంలోని 11, 12 13 14 15, 24 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లోని ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఆయా వార్డుల్లోని ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించి హారతులు పట్టారు. వార్డుల్లో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019లో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన భీమవరం నియోజవర్గ ప్రజల రుణం తీర్చుకునే విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో నూతన పశ్చిమగోదావరి జిల్లాకు భీమవరం జిల్లా కేంద్రం చేయడం జరిగిందన్నారు. గతంలో దూర ప్రాంతంలో ఉన్న జిల్లా కేంద్రం ఏలూరుకు వెళ్లి రావడానికి నియోజవర్గ ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. భీమవరం ప్రజలతోపాటు నరసాపురం పార్లమెంట్ ప్రజలందరికీ సమాన దూరంలో ఉన్న భీమవరాన్ని జిల్లా కేంద్రం చేయడం గొప్ప చారిత్రాత్మకమైన ఘట్టంగా చెప్పవచ్చు అన్నారు. ఐదేళ్లపాటు నియోజవర్గానికి పరిమితమై ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఒక పక్క ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ మరోపక్క అభివృద్ధి, సంక్షేమం అందించడం జరిగిందని అన్నారు. భీమవరం పట్టణంలో 58 నెలల్లో తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించి ఏ వార్డుకు వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గతంలో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, నేడు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందులు తొలగాయని ఆయా వార్డు ప్రజలు చెబుతున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన మొదటి రోజు నుంచి ఎలక్షన్ కోడ్ వచ్చే రోజు వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నానని అన్నారు. ఎన్నికలలో మాత్రమే వార్డుల్లో తిరిగే నాయకులు మాదిరిగా కాకుండా ఎప్పటికప్పుడు వార్డుల్లో పర్యటించి ప్రజాభిష్టం మేరకు రోడ్లు డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. గతంలో మంచినీళ్ల కోసం పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని వాటర్ ట్యాంక్ కోసం బిందులతో పెద్ద క్యూ లైన్ ఉండేదని అన్నారు. నేడు ఆ పరిస్థితి భీమవరంలో లేదన్నారు. చివరి ప్రాంతాలకు సైతం తాగు నీరు అందిస్తున్నామన్నారు. వాటర్ సరఫరాకు సంబంధించి అభివృద్ధి పనులు వేగంగా చేసి రెండు పూట్ల పుష్కలంగా నీరు అందిస్తున్నామన్నారు. ఆఖరికి వేసవిలో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా మంచినీళ్లు అందించడం జరిగిందన్నారు. భీమవరం పట్టణంలో పెరుగుతున్న జనాభా, విలీన గ్రామాల జనాభాను





దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు ప్రణాళికలతో తాగునీటికి సంబంధించి పైప్ లైన్ విస్తరణ, విస్సా కోడేరు లేఅవుట్ ,వాటర్ సరఫరా, అభివృద్ధి పనులకు అమృత పథకంలో అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం రూపొందించి డి పి ఆర్ లు తయారుచేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుత అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్తులో అభివృద్ధి పనులు సైతం అంచనా వేసి ఒక విజన్ కలిగిన నాయకునిగా పనిచేయడం జరిగిందన్నారు. ప్రజలు తనకు మరొక అవకాశం కల్పిస్తే భీమవరానికి సంబంధించి చేయవలసిన శాశ్వత అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తానన్నారు. తాను ఎప్పుడు ప్రజలతోనే ఉన్నానని కరోనా సమయంలో కూడా ప్రజలకు దగ్గరగా ఉండి తన వంతు సేవలు అందించాను అని అన్నారు. నాకు కరోనా వస్తుందేమోనని ఏ రోజు భయపడలేదని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని నిరంతరం పరితపించాను అన్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కోవిడ్ కేర్ సెంటర్ కి వెళ్లి నియోజకవర్గ ప్రజలతో పాటు ఇతర నియోజకవర్గ ప్రజలు ఎలా ఉన్నారు, వారికి అన్ని సౌకర్యాలు అందుతున్నాయో, లేదో ఎప్పటికప్పుడు చూసుకోవడం కూడా జరిగిందన్నారు. కరోనా సమయంలో ప్రజలను పట్టించుకోలేని ప్రతిపక్ష నాయకులు ఈరోజు ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడుగుతున్నారు అన్నారు. ఆపద సమయంలో అండగా నిలబడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, భీమవరంలో తనకు ప్రజలు వారి ఆశీస్సులు అందిస్తారని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలోనే భీమవరాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ గా%ా చేసి చూపిస్తానన్నారు. మెట్రోపాలిటన్ సిటీగా భీమవరంను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, నరసాపురం ఎంపీ అభ్యర్థిగా గూడూరు ఉమాబాలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మేడిది జాన్సన్, గూడూరి జగదీష్, పార్టీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య ,నల్లం రాంబాబు, గంటా సుందరకుమార్ , కందికట్ల ఎడ్వర్డ్, పాలపర్తి జోనా, యర్రంశెట్టి చందు , ముద్దుల కరుణ్ కుమార్, నందమూరి ఆంజనేయులు,భూసారపు లక్ష్మి, తుళ్లూరి చంటి, కొప్పుల సత్తిబాబు, రామాయణం సత్యనారాయణ, కట్రెడ్డి సీతారామయ్య, రేలంగి శ్రీనివాస్, సాల శ్రీను,సాల అశోకు, కుర్మదాసు వాసు, నాగలక్ష్మి ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు కర పత్రాలు పంపిణీ చేసిన అమీర్ అలీ



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** జుమా నమాజ్ తర్వాత పిడుగురాళ్ల మర్కస్ మసీదు వద్ద గురజాల నియోజవర్గంలో వైసిపి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేసిన అవినీతి, అరాచకాలు, హత్యల వివరాలు తెలిపే కరపత్రాలను పల్నాడు జిల్లా మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ ఆద్వర్యంలో పంచిపెట్టారు.తెలుగు దేశం పార్టీ జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు,గురజాల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే,గురజాల అభ్యర్థియరపతినేని శ్రీనివాసరావు ఇప్పటివరకు ముస్లిం మైనార్టీలకు చేసిన సంక్షేమ పథకాలు 2024లో గెలిచిన తర్వాత ముస్లిం మైనార్టీలకు అందించే పథకాలు వివరించే కరపత్రాలను ప్రజలకు పంచి పెట్టారు.

## వైద్యశాలకు వివిధ పరికరాలు అందజేత



**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల దేవస్థానం వైద్యశాలకు శుక్రవారం హైదరాబాద్ చెందిన హెచ్.ఇ.ఎస్. ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.వి.ఆర్. కృష్ణంరాజు వారు ఆసుపత్రికి వెంటిలేటర్-1, డిఫిబ్లేటర్-1, కార్డిక్ మానిటర్-2, బైపాస్ మిషన్-2, ఇన్ఫ్యుషన్ పంపులు-2 లను అందజేశారు.ఈ మేరకు కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజుకు వీటిని అందజేయడం జరిగింది.వీటి విలువ సుమారు రూ.16 లక్షలకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు.వీటిని అత్యవసర చికిత్స నిమిత్తం గుండెకు సంబంధించిన పరీక్షలు చేయవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతివిభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు అయ్యన్న, సహాయ ప్రజాసంబంధాల అధికారి ఎన్. శివారెడ్డి, దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో డాక్టర్లు పి. సాయికిషన్, పి. శశిధర్, సంబంధిత గుమాస్తా కె. నాగేంద్రం, దేవస్థానం వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంపలగూడెంలో టిడిపి నుంచి వైసీపీలో చేరికలు



**అక్షరవిజేత, తిరువూరు** ఎం.టి.అర్ జిల్లా గంపలగూడెం మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు తాటికొండ వాసుదేవ గురునాధరావు(వాసు) శుక్రవారం తన అనుచరుగణంతో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.పట్టణ పార్టీ అధ్యక్షులు కొత్తగుండ్ల నరసింహారావు ఆధ్వర్యంలో వాసు మరియు వారి అనుచరుగణానికి విజయవాడ పార్లమెంట్ వై యస్ ఆర్ సీపీ అభ్యర్థి కేసినేని శ్రీనివాస్ (నాని) వారి కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ సీపీ నాయకులు కొత్తగుండ్ల వంశీకృష్ణ యనమద్ది నాగమల్లేశ్వరరావు ,అల్లు కృష్ణారెడ్డి పెద్దగమల్ల హరికృష్ణ, సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి,ప్రముఖ న్యాయవాది గోగిరెడ్డి కృష్ణారెడ్డి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ సువారపు విశ్వనాథ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

సిఎం జగన్ మోహన్ రెడ్డి



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:క్రోసూరు మేమంతా సిద్ధం బహిరంగ సభకు హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.పెదకూరపాడు నియోజకవర్గం మేమంతా సిద్ధం జగనన్న జన బహిరంగ సభకు పోటెత్తిన జన ప్రవాహం.ఇసుకేస్తే రాలనంత జన సందోహం మధ్య సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభ.సీఎం జగన్ మాట్లాడుతూమరో రెండు వారాల్లో జరగబోతోందని, కురుక్షేత్ర సంగ్రామం ఈ ఎన్నికలు జగన్ కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కాదు ,పేదలకు, చంద్రబాబు చేసే మోసాలకు జరుగుతున్న యుద్ధం,ఈ ఎన్నికలు పేదవాడి భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలు మీ జగన్ కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగింపు, పొరపాటున చంద్రబాబు కి ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు,మన ఎన్నికల గుర్తు ఫ్యాన్ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు ను, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని భారీ మెజారితో గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు.

# వైఎస్సార్‌సీపీలో ముస్లింలకు సముచిత స్థానం

**వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట**

**ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు**

**పట్టణంలోని 24వ వార్డులో ఎన్నికల ప్రచారం**

**ఘనస్వాగతం పలికిన పార్టీ నాయకులు**

**పార్టీ పతాకాలతో ఉత్సాహంగా**

**పాల్గొన్న యువకులు, మహిళలు**



అక్షర విజేత చిలకలూరిపేట వైఎస్సార్‌సీపీలోనే ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం లభించిందని పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 24 వార్డులో శుక్రవారం పర్యటించారు. పార్టీ నాయకులు, యువకులు, మహిళలు కావటికి పుష్పగుచ్చాలను ఇచ్చే పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి ఆధ్వర్యంలో వార్డులోని అమీమియా మసీదు వద్ద నుండి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు కల్పించిన 4శాతం రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నా..కూటమిలో భాగస్వాములైన టీడీపీ, జనసేన పార్టీల నేతలు చంద్రబాబు, పవన్ మాట్లాడకపోవటం సిగ్గుచేటు అన్నారు. ముస్లింలను టీడీపీ కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుందంటూ విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు మేలు జరిగింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే అన్నారు. ముస్లిం వర్గీయులకు డిప్యూటీ సీఎంతో పాటు మేయర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర పదవులు కేటాయించారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో ముస్లింలకు 7టిక్కెట్లు కేటాయించి, వారిపై ప్రేమను చాటుకున్నారన్నారు. అర్చకులు, పాస్టర్లు, ఇమామ్‌లకు ఏటా ఆర్థిక సాయం అందించటం అనేది రాష్ట్ర చరిత్రలో ఎన్నడు జరగలేదని చెప్పారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా చైర్మన్ పదవిని ముస్లింలకు అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వందే అన్నారు. యువకులు షేక్ దరియావలిని ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హోదా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే లభించదని తెలిపారు. ఇలా అనేక రంగాలలో ముస్లింలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి, వారి అభ్యున్నతికి కృషి చేసిన వారిలో నాటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆ తరువాత ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. ఒకవైపు ముస్లింల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అందిస్తూనే, మరోవైపు రాజకీయ పదవులైన నామినేటెడ్ పోస్టులు ఇస్తూ ముస్లిం మైనార్టీ వర్గీయులకు అండగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రదాత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ముస్లింలంతా సమిష్టిగా మద్దతు నివ్వాలని కోరారు. అలాగే చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా పి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, 24వ వార్డు కౌన్సిలర్ షేక్ కరీముల్లా, కో ఆప్షన్ పోలిశెట్టి మస్తాన్, బక్షుమేస్త్రీ, పార్టీ వార్డు కన్వీనర్ సయ్యద్ బాజీషహీద్‌బాబా, బూత్ కన్వీనర్ గుడికందుల శ్రీనివాసరావు, నాయకులు షేక్ బాజానీ, కరీముల్లా, బాష, జనరేటర్ మస్తాన్, కౌన్సిలర్లు షేక్ మీరాబి, శ్రీలక్ష్మి, భారతి, ఈసూబ్‌అలి, నాగూర్, భరత్, విల్సన్, సీనియర్ నాయకులు తాళ్ల అంజిరెడ్డి, బషీర్‌మేస్త్రీ, గేరా లింకన్, అరటికాయల కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ భక్తునికి స్వామివారి దర్శనం భాగ్యం కలగాలి

**ఈనెల 10వ తేదీన చందనోత్సవం**

**నీలాద్రి గుమ్మం ద్వారానే భక్తులకు దర్శనం**

**మూడవ తేదీ నుండి ఎనిమిదవ తేదీ వరకు**

**స్వామివారి చందనోత్సవం టికెట్లు అమ్మకం**

అక్షర విజేత సింహాచలం:: సాధారణ భక్తులకు కూడా స్వామివారి చందనోత్సవ నిజరూప దర్శనం కలిగే విధంగా దేవాదాయ శాఖ, పోలీస్, రెవిన్యూ శాఖలు కలిసి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున్ తెలిపారు, వచ్చే పదవ తేదీన నిర్వహించే చందనోత్సవం నిర్వహణ వివరాలను తెలిపేందుకు సింహగిరిపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం చందనోత్సవం ఏర్పాట్లు టికెట్లు పంపిణీ విధానమును పరిగణలోనికి తీసుకొని అటువంటి చర్యలు మరల పునరావృతం కాకుండా ఈ సంవత్సరం చందనోత్సవాన్ని విజయవంతం చేయుటకు గాను నూతనముగా కొన్ని మార్పులను తీసుకురావడం జరిగిందని తెలిపారు, చందనోత్సవం ముందు రోజు అనగా తొమ్మిదవ తేదీ సాయంత్రం 6 గంటల నుండి భక్తులకి దర్శనం నిలిపివేస్తున్నామని బస్సులు కొండపైకి నిలుపుదల చేయడమైనదని, మెట్ల మార్గం ద్వారా గాని, సొంత వాహనముల ద్వారా గాని భక్తులు కొండపైకి అనుమతించబడరని తెలిపారు, చందనోత్సవం రోజు తెల్లవారుజామున ఒంటిగంట నుండి సుప్రభాత సేవ అనంతరము స్వామి వారిపై ఉన్న చందనమును తొలగించి అప్రదముగా ఆలయ అనువంశిక ధర్మకర్త వారి యొక్క కుటుంబ సభ్యులు దర్శనము చేసుకున్న అనంతరం నాలుగు గంటల నుండి ఉచిత దర్శనము, అలాగే 300 రూపాయలు, వెయ్యి రూపాయలు టికెట్లు తీసుకున్న వారికి నీలాద్రి ద్వారం నుండి దర్శనం కల్పించబడినని ఆయన తెలిపారు, 1500 రూపాయల టికెట్లు తీసుకున్న వారికి కూడా తెల్లవారుజామున 5:30 గంటల నుండి స్వామి స్వామి వారి దర్శనం నీలాద్రి ద్వారం వద్ద నుండి మాత్రమే కల్పించబడును, ఎక్కువ మంది భక్తులకు దర్శనం కల్పించవలననే సంకల్పంతో అంతరాలయ దర్శనములు నిలుపుదల చేయడమైనదని ఆయన తెలిపారు, చందనోత్సవం రోజు తెల్లవారుజామున ఒంటిగంట నుండి మాత్రమే కొండపైకి ఏర్పాటు చేసిన బస్సులలో భక్తులు చేరుకోవాలని ఆయన తెలిపారు, భక్తుల సౌకర్యార్థము హనుమంతువాక శొంట్యాం మార్గము ద్వారా వచ్చు వారు ఉచిత దర్శనం వారు అడవివరం జంక్షన్ వద్ద గల మైదానం నందు 300 టికెట్లు తీసుకున్నవారు కొత్త టోల్గేట్ దగ్గర గల



గురుకుల పాఠశాల వద్ద, 1000 రూపాయలు టికెట్లు తీసుకున్న వారు 1500 రూపాయల టికెట్లు తీసుకున్న వారు శ్రీనివాస్ నగర్ కొత్త కళ్యాణమండపం వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశమునందు వారి యొక్క సొంత బాధ్యతపై వాహనములను నిలబదలు చేయాలని కలెక్టర్ తెలిపారు,

భక్తులు టికెట్టుపై ముద్రించిన సమయమునకు రెండు గంటల ముందుగా మాత్రమే దేవస్థానం వారు ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా కొండపైకి చేరుకోవాలని సూచించారు, భక్తులకు 300, 1000, రూపాయల టికెట్లు మూడవ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి, నాలుగో తేదీ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రతిరోజు ఏడవ తేదీ వరకు టికెట్లు విక్రయం జరుగునని తెలిపారు, 8వ తేదీ నుండి టిక్కెట్లు విక్రయం వెలుగుదలా చేయబడినని ఆదరణ భక్తులకు కూడా త్వరితగతిన దర్శనం లభించుటకు గాను చందన యాత్ర రోజు కూడా ఎటువంటి దర్శనం టికెట్లు విక్రయాలు జరగవని ఆయన తెలియజేశారు, టిక్కెట్లు లేని భక్తులకు ఉచిత దర్శనము క్యూలైన్ల ద్వారా మాత్రమే దర్శనములు లభించునని, మూడవ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 300 రూపాయలు 1000 రూపాయలు 1500 రూపాయలు టికెట్లు స్వయంగా భక్తులు %ఌఌ.ఖజాూవఎజూశ్రీవం.ఖజాూస్త్రశీజ.ఱఅ% అనే ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా ఏడవ తేదీ సాయంత్రం 6 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం టికెట్లు పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు, టికెట్ల విక్రయాలలో ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా 300 రూపాయలు 1000 రూపాయలు 1500 రూపాయలు విలువగల టిక్కెట్లు పై వాటర్ మార్కు, బార్కోడ్ తో రూపొందించి, హొలోగ్రామ్ అతికించి, దేవాలయ కాపి, భక్తునికి ఒక కాపి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, టికెట్టు ఉన్న ప్రతిభక్తుడు విధిగా టికెట్టు స్కానింగ్ చేయించుకోవాలని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎటువంటి ప్రోటోకాల్ దర్శనాలు అనుమతించబడవని, టికెట్లు బ్యాంకుల నందు లేదా ఆన్లైన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేసుకోవాలని సూచించారు, 1500 ,1000 రూపాయల టికెట్లు తీసుకున్న భక్తులకు ప్రత్యేకంగా 40 మినీ బస్సులు ఏర్పాటు చేశామని, స్వామివారి చందనోత్సవం రోజు సాయంత్రం 6 గంటల తరువాత భక్తులు కొండపైకి అనుమతించబడరని, సాయంత్రం ఏడు గంటలకు క్యూలైన్లు ప్రవేశము నిలుపుదల చేస్తామని, అంతవరకు క్యూ లైన్ లలో ఉన్న భక్తులకు మాత్రమే దర్శన భాగ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు, జీవీఎంసీ వారు సహకారంతో కొండపైన మరియు కొండ దిగున భక్తులకు త్రాగునీటి సదుపాయము, పారిశుద్ధ్యం శుభ్రపరుచుటకు తగిన చర్యలు తీసుకున్నామని, భక్తుల సౌకర్యార్థము కొండపైన 145 తాత్కాలిక మరుగుదొడ్లు మరియు కొండ దిగువన 100 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడమైనదని, మంచినీటి సౌకర్యార్థము కొండపైన 230 కుళాయి కనెక్షన్లు, కొండ దిగువన 56 ప్రదేశములనందు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయబడినదని, చందనోత్సవం రోజు కొండపై జరుగు ఉత్సవము అంతా సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంటుందని ఈ ఉత్సవాలలో భాగంగా 26 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినది కలెక్టర్ తెలిపారు,ఈ సమావేశంలో ఆలయ ఈవొ శ్రీనివాసరావు, పోలీస్, రెవెన్యూ శాఖ లో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethateluguda ily@gmail.com